

**• పంట పొలాల్లో వేడుకలు**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం వనపర్తి జిల్లా కడుకుంట్ల గ్రామ శివారులోని పంటపొలాల్లో కేసీఆర్ ఫ్లెక్సీతో వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

# హరిత ప్రేమికుడు కేసీఆర్

- మొక్కలు నాటడమే ఆయనకు మనమిచ్చే పుట్టినరోజు కానుక
- వృక్షార్చనతో కేసీఆర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హరిత ప్రేమికుడని కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ప్రశంసించారు. హరితహారం కార్యక్రమం ద్వారా తన పదేండ్లపాలనలో రాష్ర్టాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చినట్టు గుర్తుచేశారు. కేసీఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17ను పురస్కరించుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు సంతోష్‌కుమార్ పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా పంజాగుట్టలోని జలగం వెంగళరావు పార్కులో 40 మంది కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు పెద్దఎత్తున మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా హాజరైన సంతోష్‌కుమార్ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భగా కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్టు పేర్కొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని విమర్శించారు. కేసీఆరే రాష్ర్టానికి శ్రీరామరక్ష అని స్పష్టంచేశారు. ఆయన నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్టు తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటాలని, రక్త దానాలు చేయాలని, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారికి ఎంపీ సంతోష్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు మేడె రాజీవ్‌సాగర్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, దేవీప్రసాద్, ముజీవుద్దీన్, గూడూర్ ప్రవీణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వాసు, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, జూలూరు గౌరీశంకర్, మెట్టు శ్రీనివాస్, సుమిత్రాఆనంద్, రజినీసాయిచంద్, మంత్రి శ్రీదేవి, మన్నె కవితారెడ్డి, చిరుమళ్ల రాకేశ్, ఆంజనేయులుగౌడ్, గజ్జెల నగేశ్, వాసుదేవరెడ్డి, వై సతీశ్‌రెడ్డి, పాటిమీది జగన్, ఇంతియాజ్, వల్యానాయక్, దామోదర్‌గుప్తా, కిశోర్‌గౌడ్, ఉపేంద్ర, పల్లె రవికుమార్‌గౌడ్, అక్బర్, నాగేందర్ గౌడ్, మఠం భిక్షపతి, వెంకటేశ్వర్‌రెడ్డి, సర్వోత్తమ్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, తుంగ బాలు, గోసుల శ్రీనివాస్, మెట్టు శ్రీనివాస్, శ్రీధర్, రాఘవేంద్రయాదవ్, పూర్ణచందర్, సతీశ్, ఎన్ఎన్ రాజు, అమృత్‌హాన్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వెంగళ్‌రావు పార్కులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

**• మొక్క నాటి.. సెల్ఫీ దిగి..**



వృక్షార్చనలో భాగంగా మహబూబాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మొక్క నాటి సెల్ఫీ దిగుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు

**• సకుటుంబ సమేతంగా..**



వృక్షార్చనలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

**• నెవార్క్ సిటీలో..**



కేటీఆర్, మహేశ్ తన్నీరు పిలుపు మేరకు అమెరికాలోని నెవార్క్ సిటీలో బీఆర్ఎస్ యూఎస్ఏ, హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం అనంతరం కేక్ కట్ చేస్తున్న నాయకులు

**• కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం ..**



జగిత్యాల జిల్లా రాజేశ్వరరావుపేటలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

**• బూరుగుపల్లిలో వృక్షార్చన..**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లిలో మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులు

**• సంగారెడ్డిలో..**



వృక్షార్చనలో భాగంగా సంగారెడ్డిలో వృక్షజీవి డాక్టర్ మార్కండేయులుతో కలిసి మొక్క నాటుతున్న పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు తదితరులు

**• న్యూజిలాండ్‌లో..**



కేసీఆర్ జన్మదిన వేడుకలను న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బీఆర్ఎస్ న్యూజిలాండ్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి అరుణ్‌ప్రకాశ్, న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు కల్యాణ్‌రావు, నాయకుడు కిరణ్ పోకల పాల్గొన్నారు.

**• ఖతర్‌లో..**




ఖతర్‌లో బీఆర్ఎస్ ఖతర్ ఉపాధ్యక్షుడు గడ్డి రాజు, సీనియర్ నాయకుడు ఎల్లయ్య తాళ్లపల్లి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

**• లండన్ నగరంలో..**



లండన్‌లో నిర్వహించిన వృక్షార్చన కార్యక్రమంలో పాల్గొన్న ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం తదితరులు



**• 500 మొక్కలు నాటిన ముక్రా(కే)**

కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే) గ్రామస్థులు 500 మొక్కలు నాటారు. గ్రీన్‌ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపుతో చేపట్టిన వృక్షార్చనలో భాగంగా గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల్లో మొక్కలు నాటినట్టు మాజీ సర్పంచ్ మీనాక్షి గాడ్గే తెలిపారు.

-ఇచ్చోడ